ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

20.5.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 329 | పేజీలు : 10 Pages : 10 | Published from : Karimnagar Circulated to : Telangana







## కాళేశ్వరం కమిషన్‌లో
# బిగ్ ట్విస్ట్



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అవకతవకలపై న్యాయ విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. విచారణ గడువును జూలై 31 వరకు పొడిగిస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 02



# నల్లమల అభివృద్ధికి కృషి
## నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

- గిరిజనుల సంక్షేమానికి 12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్

**నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని.. పాలమూరు, నల్లమల అంటే తనకు ఎంతో గౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చారు.. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర గతపాలకులది అని సీఎం రేవంత్ అన్నారు. 2029లోపు కోటిమందిమహిళలు కోటీశ్వరులు కావడమే లక్ష్యమన్నారు.**

**అమ్రాబాద్, మే 19:** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారు-స్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి

మిగతా 2 లో



## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

02



# భారత్ ధర్మసత్రం కాదు

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

04



# ఉపరితల ఆవర్తన ప్రభావం

తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు మరో నాలుగు రోజులపాటు వానలు 02

# పోటెత్తిన భక్తులు
## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు



కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. సోమవారం కాళేశ్వర క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి సైకత లింగాలకు పూజలు చేస్తున్నారు. కాళేశ్వర ముక్తేశ్వరుడు, శుభానంద దేవిని దర్శించుకునేందుకు బారులు తీరారు. 03

# జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

- దాడికిముందు పహల్గామ్‌ను సందర్శించినట్లు గుర్తింపు
- వీడియోలు పాక్‌కు పంపినట్లు నిర్ధారణ
- నిఘా ఏజెంట్లతోనూ సంబంధాలు
- పాక్ హైకమిషన్ వ్యక్తితో కలసి ఉన్న ఫోటోలు గుర్తింపు



**న్యూఢిల్లీ, మే 19:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విష యాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెల ల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలిం ది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గు ర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్లతో పంచుకున్నట్లు భావిస్తు న్నారు. పాకిస్తాన్ నిఘా ఏజెంట్లతో ఆమె సన్నిహితంగా ఉ న్న ఫో టోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

మిగతా 2 లో

## మధ్యప్రదేశ్ మంత్రిపై సుప్రీం ఆగ్రహం

- కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం

04




03

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా సీఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి



02

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీశ్ విమర్శలు

03




# అప్పుల బాధతో కుటుంబం అదృశ్యం

**సిద్దిపేటలో జిల్లాలో ఘటన** 02

సిద్దిపేట జిల్లాలో ఒక కుటుంబం అదృశ్యమైంది. అప్పులు ఎక్కువయ్యాయని వడ్డీలు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో వారు ఇల్లు వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కాగా అదృశ్యమైన వారిలో భార్యాభర్తలు బాలకిషన్, వరలక్ష్మితో పాటు వారి పిల్లలు శ్రవణ్ కుమార్, కావ్య, శిరీష ఉన్నారు. వీరు సిద్దిపేటలోని ఖాదర్ పుర వీధిలో ఉండేవారని, అప్పులు ఎక్కువ కావడంతో ఇల్లు వదిలి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా వారంతా ఇల్లు వదిలివెళ్లే సమయంలో అందరి ఫోన్లు ఇంట్లోనే పెట్టి పోవడంతో వారి ఆచూకీ తెలుసుకోవడం కష్టంగా మారింది.

# ఈదురుగాలుల విషాదం

- తెగిపడ్డ హైటెన్షన్ వైరు
- బైక్‌సహా కాలి బూడిదైన రైతు



.. 3లో

# ఉపరితల ఆవర్తన ప్రభావం

### తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్, మే 19 :** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్, మే 19:** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మ-రోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

# అప్పుల బాధతో కుటుంబం అదృశ్యం



**సిద్దిపేట, మే 19 :** పట్టణంలో ఓ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. ఖాదర్‌పుర వీధిలో నివసించే ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యమయ్యారు. ఫోన్లు కూడా ఇంట్లోనే వదిలేశారు. శనివారం ఉదయం నుంచి ఎవరు కనిపించకపోవడంతో ఏదైనా ఊరికి వెళ్లి ఉంటారని బంధువులు, స్థానికులు భావించారు. కానీ, రెండు రోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో వారు కంగారు పడ్డారు. దీంతో బంధువులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. తమకు అప్పులు ఉన్నాయని.. డబ్బు ఇచ్చేవారు తిరిగి ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నాం అని ఆ లేఖ రాశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన వారి వివరాలు వీరబత్తిని బాలకిషన్, తండ్రి జనార్ధన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీషగా తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# ఈదురుగాలులకు తెగిపడ్డ హైటెన్షన్ వైరు

### వైరు తగలడంతో టూవీలర్ సహా కాలి బూడిదైన రైతు



**ఖమ్మం, మే 19:** 33/11 కెవి హైటెన్షన్ విద్యుత్ లైన్ తీగ తెగిపడిన విషయాన్ని గమనించక పోవడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న రైతు అది తాకడంతో విద్యుత్ షాక్ తగిలి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, కొత్తూరులో సోమవారం చోటుచేసుకుంది. గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీగా ఈదురుగాలతోపాటు- భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో విద్యుత్ లైన్ తీగ ఒకటి తెగి కింద పడింది. గ్రామానికి చెందిన పైడిమర్ల పెద్ద మురళీ రెడ్డి (59) అనే రైతు సోమవారం ఉదయం ఎప్పటిలాగే ద్విచక్ర వాహనంపై పొలం పనులకు వెళ్లాడు. అయితే, తెగిపడిన విద్యుత్ లైన్‌ను అతను గమనించలేదు. ద్విచక్ర వాహనంపై వెళ్లేందుకు వైరు దాటగా వాహనంతో సహా గుర్తుపట్టని రీతిలో కాలి బూడియ్యాడు. ఈ విషయాన్ని గమనించిన కొందరు రైతులు విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేయగా సరఫరా నిలిపివేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

మొదటి పేజీ తరువాయి



సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు



**న్యూఢిల్లీ, మే 19:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు- అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు- గుర్తించారు. ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు- దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు- జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు- సమాచారం. జ్యోతితోపాటు- మరో ఐదుగురి గుట్టు-ను కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


### నిఘా ఏజెంట్లతోనూ జ్యోతి మల్హోత్రాకి సంబంధాలు

పాకిస్తాన్ కు కీలకమైన భారత ఆర్మీ సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- గుర్తించి అరెస్ట్ చేసిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గూఢచర్యం కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ నిఘా ఏజెంట్లతో ఆమె సన్నిహితంగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు కేక్ తీసుకువస్తున్న వ్యక్తితో మల్హోత్రా కలిసి ఉన్న ఓ ఫోటో బయటకొచ్చింది. పాకిస్తాన్ పర్యటన సందర్భంగా.. జ్యోతి తాను హాజరైన పార్టీలో కేక్ తెచ్చిన వ్యక్తిని కలిసినట్లు- ఉన్న ఫోటో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో జ్యోతిపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు- ఇప్పటికే అధికారులు గుర్తించారు. భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తరువాత, పోలీసులు, వివిధ నిఘా సంస్థలు దేశవ్యాప్తంగా సామాజిక వ్యతిరేక శక్తులపై చర్యలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ సహకారంతో గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతోపాటు- ఇప్పటిరకు 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

**అమ్రాబాద్, మే 19:** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభిస్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

# కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలు



**కాళేశ్వరం, మే 19:** కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు- చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
20 మే 2025


# డిక్లరేషన్లు కాదు..డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



**హైదరాబాద్, మే 19:** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుం టున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉ ంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## సమస్యల పరిస్కారం కోసం వెళితే అరెస్టులా

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగర్‌కర్నూలు పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేసిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన అని నిలదీశారు. నల్లమల అడవుల నుంచి వచ్చానని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. అడవి బిడ్డల సంక్షేమం పట్ల మీకు ఉన్న ప్రేమ ఇదేనా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తమ సంక్షేమం కోసం ఐటీ-డీఏ పీవోగా ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడం తప్పా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదనే విషయాన్ని మీకు తెలపాలని రావడమే వారు చేసిన తప్పా అని అడిగారు. తమ ఆరాధ్య దైవాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తమ బాగు కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేయడం వారి తప్పా అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులు మల్లికార్జున్, పద్మ గురువయ్యతోపాటు- అమ్రాబాద్ పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన చెంచులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, మే 19 :** అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

# కాల్పుల విరమణలో అమెరికా పాత్ర శూన్యం

## పార్లమెంటరీ కమిటీకి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరణ



**న్యూఢిల్లీ, మే 19:** భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం పార్లమెంటరీ కమిటీకి చెప్పారని ఓ కథనం తెలిపింది. సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నారని మిస్రీ నొక్కిచెప్పారని పార్లమెంటరీ వర్గాలు తెలిపినట్లు- పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్ వివాదాన్ని ఆపడంలో తన పాత్ర గురించి పదే పదే ప్రస్తావించారు. ట్రంప్ వాదనలపై ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మిస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కనీసం ఏడుసార్లు కాల్పుల విరమణకు దోహదపడ్డానని బహిరంగంగా చెప్పుకున్నారు. ఈ అంశంపై భారతదేశం ఎందుకు మౌనంగా ఉందని పార్లమెంట్ ప్యానెల్‌లోని ఒక సభ్యుడు ప్రశ్నించారు. ముఖ్యంగా ట్రంప్ తన ప్రకటనలలో కశ్మీర్‌ను ప్రస్తావిస్తూనే ఉన్నారని మరో సభ్యుడు సూటిగా ప్రశ్నించారు. దీంతో భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణ ద్వైపాక్షిక నిర్ణయం అని, మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొంటూ విదేశాంగ కార్యదర్శి ఈ వాదనలను తోసిపుచ్చారని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. యుద్ధ విరమణ ఒప్పందంలో అమెరికా ఎటు-వంటి పాత్ర పోషించలేదని మిస్రీ ప్యానెల్‌కు వివరణ ఇచ్చారు. ఇంకా.. భారత్- పాకిస్థాన్ మధ్య వివాదం సంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉందని, ఇస్లామాబాద్ నుంచి ఎటు-వంటి అణ్వాయుధ దాడులకు సంబంధించిన అనుమానిత సంకేతాలు లేవని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు. కానీ.. పాకిస్థాన్ చైనా మూలాల సైనిక హార్డ్‌వేర్‌ను ఉపయోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన విక్రమ్ మిస్రీ.. 'వారు ఏమి ఉపయోగించినా పర్వాలేదు. మనము వారి వైమానిక స్థావరాలను తీవ్రంగా దెబ్బతీశాం అని చెప్పినట్లు- తెలుస్తోంది. యుద్ధ సమయంలో కోల్పోయిన భారతీయ విమానాల సంఖ్య గురించిను చెప్పేందుకు మిస్రీ నిరాకరించారు. జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ వ్యాఖ్యానించలేదు.



# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

## తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్

## అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే

**న్యూఢిల్లీ, మే 19:** పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉ న్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు- భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉ ంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఘర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్లాన్ పాటియాల లోని ఖల్సా కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు- ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు-కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

# మళ్లీ కోవిడ్ కలకలం

## నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**ముంబై, మే 19:** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తోంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు-పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్..తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

# పల్లె ప్రగతికి బిఆర్ఎస్ ప్రత్యేక కృషి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి



**జనగామ, మే 19:** పల్లె పట్టణ ప్రగతి కార్యాక్రమాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో పటిష్టంగా నిర్వహించామని, కానీ ప్రస్తుం గ్ఆమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక కార్యక్రమాలు విజయం సాధించాయి. గ్రామాలను పచ్చగా,పరిశుభ్రంగా నిలిపేందుకు అధికారులు కృషి చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశయానికి అడుగులు పడ్డాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించారు. గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కమిటీని ఏర్పాటు చేశాం. అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉ ండేలా చర్యలు తీసుకున్నాం. ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, 24గంటల ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చి చూపారని అన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

- స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
- తిప్పకొట్టిన భారత సైన్యం
- వీడియోలు విడుదల చేసిన ఆర్మీ



**న్యూఢిల్లీ, మే 19:** పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్ధనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు- పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్టర్న్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం



# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి!

స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను దమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్ధంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధకారాలను దఖలు పరచాలి. నిధులు సకాలంలో విడుదల చేయాలి. అప్పుడే గ్రామాలు బలపడతాయి. ఎన్నికలకు ముందే ఈ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి.

### మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై

# సుప్రీం ఆగ్రహం

**మొక్కుబడి క్షమాపణలె అంగీకరించలేమని వెల్లడి**

**కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం**



**న్యూఢిల్లీ, మే 19:** ఆర్మీ అధికారి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని ఆదేశించింది. మొక్కుబడి క్షమాపణలు అంగీకరించలేమి హెచ్చరించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడ చెప్పారు? ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు- నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్‌ను ఏర్పాటు- చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్‌లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.



# ఆశ్రయమివ్వడానికి భారత్ ధర్మసత్రం కాదు

**శ్రీలంక శరణార్థి అభ్యర్ధనను తోసిపుచ్చిన సుప్రీం**

**న్యూఢిల్లీ, మే 19 :** ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# మంచిని పెంచుకోవాలి!

ఆధ్యాత్మికం



**తిరుమల, మే 19:** సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి- ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష! శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
20 మే 2025


# తిరుపతిలో హౌసింగ్ జియో ట్యాగింగ్ మేళా



**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా తిరుపతి నగర పరిధిలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు జియో ట్యాగింగ్ చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జియో ట్యాగింగ్ వెళ్ళే లబ్ధిదారుల వాహనాలను సోమవారం కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో తిరుపతి నగరంలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు చిందేపల్లి, ఎం.కొత్తపల్లి, కల్లూరు, లేఔట్లలో నిర్మిస్తున్న ఇళ్లకు జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. మెంత్తం 19,086 మంది లబ్ధిదారులకు గాను దాదాపు 10,000 వేల మందికి జియో ట్యాగింగ్ పూర్తయిందని, మిగతా పెండింగ్ లబ్ధిదారులకు ఈ 19, 20, 21 తేదీలలో మూడు రోజులపాటు 9086 మంది లబ్ధిదారులకు జియో ట్యాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ మూడు రోజులలో ఎవరైనా వెళ్లకపోతే మిగతా రోజులలో లబ్ధిదారులు వారికి ఇచ్చిన ఇంటి పట్టా ఆధారంగా లేఅవుట్ కు వెళ్లి లబ్ధిదారులు జియో ట్యాగింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హౌసింగ్ డిఈఈ లు మోహనరావు, శ్రీనివాస్, కుమార్, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, సెక్టోరల్ ఆఫీసర్లు, సచివాలయ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎంపీ నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం

## ప్రారంభించిన ఎంపీ గురుమూర్తి



**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** తిరుపతి పార్లమెంటు పరిధిలోని సత్యవేడు నియోజకవర్గం, కేవీబీపురం మండలం ఆధరం గ్రామంలో ఎంపీ నిధులతో రూ.11.64 లక్షల వ్యయంతో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ గురుమూర్తి, సమన్వయకర్త రాజేశ్‌సోమవారం ప్రారంభించారు. గ్రామ మహిళా సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించగా, ఎంపీ గురుమూర్తి స్విచ్ నొక్కారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. దీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎంపీ గురుమూర్తికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, మంచి మెజారిటీ అందించిన సత్యవేడు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ప్లాంటు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.



# డీఎంహెచ్‌వోను కలిసి 108 పీఎం

**నేటి సాక్షి, నారాయణపేట:** ఈఎంఆర్ఐ సంస్థ 108/102 అంబులెన్స్ ల మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి సోమవారం నారాయణపేట డీఎంఎచ్ఓ జయచంద్ర మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఉచిత సేవలు అందిస్తున్న 108/102 సేవలను గురించి వివరించారు. అంబులెన్స్ లో ఉన్న పరికరాలు, మందుల గురించి చెప్పారు. అత్యవసర సమయంలో ప్రజలు 108 కాల్ చేస్తే, తక్షణమే స్పందించి సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్‌వో సూచించారు.

# మరోమారు తిరుమలరెడ్డి ఎన్నిక



**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** తిరుపతి జిల్లా రామచంద్రాపురం టీడీపీ మండలాధ్యక్షుడిగా రాయలచెరువు పేట గ్రామానికి చెందిన మేకల తిరుమలరెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మిట్టూరు కమ్యూనిటీ హాల్‌లో టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు వీ గణపతి నాయుడు, పెరుగు భాస్కర్ రెడ్డి, ఊరిబిండి మునిశేఖర్ మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొట్టే గిరిధర్ రెడ్డి, తానికొండ మోహన్ మురళి, ప్రధాన కార్యదర్శిగా రావిళ్ల గిరిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎన్ కమలాకర్ రెడ్డి, కే రాఘవేంద్ర నాయుడు, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, కార్యదర్శులుగా పంతల వెంకటేష్, చెరుకూరి రవి ప్రసాద్, వాసు యాదవ్, కోశాధికారిగా మధుసూదన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మాజీ ఎంపీపీ కేశవుల నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి ఎన్ చిన్నబాబు, చేకూరి జనార్దన్ చౌదరి, పసుపులేటి విజయ్ కుమార్, కొట్టే నరసింహారెడ్డి, జేడీ జగన్, కొడవటిగంటి ధనంజయ చౌదరి, లెక్కల మహేష్ నాయుడు, దినేష్ చౌదరి, కొట్టే ముద్దుకృష్ణారెడ్డి చిరంజీవి, బండి విజయ్ కుమార్ రెడ్డి, ఆకా దేవరాజులు, బి రమణారెడ్డి, నాగభూషణం, మహిళా నాయకురాలు సుగుణమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## పేట ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణపేట:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ స్వీకరించారు. బాధితుల నుంచి 09 ఫిర్యాదులను రాగా, వాటిని పరిశీలించాలని సంబంధిత ఏరియా సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా రెవెన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని, లేదా సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని కోరారు. ఎలాంటి ఆవేశాలకు లోనుకాకూడదని ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టొద్దని చెప్పారు. పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తద్వారా పోలీస్ శాఖ పై భరోసా నమ్మకం కలుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు, ఇతర కార్యాలయాలకు వెళ్లే ఫిర్యాదుదారులు మధ్యవర్తులను తీసుకెళ్లరాదని స్వయంగా వెళ్లి సమస్యను ఫిర్యాదు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

# విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చాలని రైతుల ధర్నా



**నేటి సాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** వ్యవసాయ పొలాల్లో విరిగిన ఇనుప విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్లను మార్చాలని సోమవారం గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లిలో రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరిగిన విద్యుత్ స్తంభాలు రైతులకు ప్రమాదకరంగా మారాయని, అలాగే విద్యుత్ వైర్లు చేతికి అందే ఎత్తులో ఉండడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. వరి కోసే సమయంలో హార్వెస్టర్ విద్యుత్ తీగలు తగిలి షాక్ కొట్టిన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి కోయాలంటే ట్రాన్స్‌ఫార్మర్‌ఆఫ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మండల ఏఈకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చాలంటే విద్యుత్ అధికారులు పైసలు అడుగుతున్నారని ఆరోపించారు. విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చి, లూజ్ వైర్లను సరిచేయాలని కోరారు. లేదంటే పురుగుల మందు డబ్బాలతో సబ్ స్టేషన్‌ను ముట్టడిస్తామని రైతులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ మండలాధ్యక్ష పదవికి హర్షవర్ధన్ నామినేషన్



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పూసలపాడు గ్రామానికి చెందిన బొక్కల హర్షవర్ధన్ రెడ్డి నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాన్ని కుంభం శివకుమార్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, ఎల్ రాములు, నరహరి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ కార్యదర్శి, ఎంపీడీవోను సస్పెండ్‌చేయాలి

## బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షు బొదిగెలి శ్రీనివాస్



**నేటి సాక్షి, నారాయణపేట:** ప్రజా ఫిర్యాదులు, గ్రామ కంఠం భూములు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న నారాయణపేట జిల్లా ధన్వాడ గ్రామ పంచాయతి కార్యదర్శి, ఎంపీడీవోపై విచారణ జరిపి, సస్పెండ్ చేయాలని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ హైదరాబాద్ లోని పంచాయతీ రాజ్ కమిషనర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులతో అంటకాగుతూ, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, విలువైన గ్రామ కంఠం భూములను అక్రమార్కులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గ్రామ కంఠం భూముల ఆక్రమణలపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా, మండల ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శికి కనీస పట్టింపు లేదన్నారు. ధన్వాడ పంచాయతీ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా కనీస విచారణ గానీ, చర్యలు గానీ తీసుకోకపోవడం ఏంటని? ప్రశ్నించారు. జీపీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇచ్చిన అన్ని అనుమతులపై విచారణ జరపాలన్నారు. తక్షణమే పంచాయతీ అధికారుల,అవినీతి అక్రమాలపై,విచారణ జరిపి,సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్లపై వాహనాలు నిలుపొద్దు



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో వాహనాలు నిలిపినా, ఫుట్‌పాత్‌పై బండ్లు నిలిపినా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాములు హెచ్చరించారు. సోమవారం మరికల్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డుపై ఉన్న పలు కూరగాయల బండ్లను, టీ స్టాళ్లను, ఫ్రూటు స్టాళ్లను తొలగించే కార్యక్రమాలను నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సామగ్రిని గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ పై వేసుకొని వెళ్లిపోయారు.

# మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

- సబ్ కలెక్టర్ కు బీజేపీ నాయకుల ఫిర్యాదు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మున్సిపల్‌కమిషనర్‌ను వెంటనే సస్పెండ్‌చేయాలని బీజేపీ పట్టణ నాయకులు సబ్‌కలెక్టర్ అమిత్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ, ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి, యథేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని పారిశుద్ధ్యం, దోమల నివారణ, మంచినీటి సమస్య, చెత్త బండ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మామూళ్ల వసూళ్ల మత్తులో మిర్యాలగూడ కమిషనర్ ఉన్నారని, ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన ప్రభుత్వ అధికారి, బడుగు బలహీన వర్గాలపై అధికారం చూపుతూ, పెత్తందారుల కనుసన్నల్లో యదేచ్ఛగా టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శానిటేషన్ ప్రతి విభాగంలో భారీగా అవినీతికి పాల్పడుతున్న మిర్యాలగూడ కమిషనర్ పై చర్యలు తీసుకోని, మిర్యాలగూడ పట్టణాన్ని కాపాడాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ వన్ టౌన్ అధ్యక్షుడు బంటుగిరి, ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బంటు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట:** పేట జిల్లాలోని మక్తల్ మండలం పరిధిలోని సంఘుమండ గ్రామంలో సోమవారం నిర్వహించిన బీరప్ప స్వామి బండారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా, చిన్న హనుమంతు, సత్యారెడ్డి శంకర్ రెడ్డి ఎల్లలింగ హనుమంతు, బాలప్ప, లింగప్ప, ఎల్ల లింగం, నర్సప్ప, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ




**నేటి సాక్షి, నారాయణపేట:** ఈ నెల 15 నుండి 18 వరకు జనగాం జిల్లాలో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలు, 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఫాస్ట్ 5 నెట్ బాల్ పోటీల్లో నారాయణపేట జిల్లా కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. సతీష్, శివ, సిద్ధు, అరవింద్ , వంశీచంద్, హరీష్, శ్రీనివాస్ ప్రథమ బహుమతి సాధించారు. నాగర్ కర్నూలు జిల్లా మిక్స్ నెట్ బాల్ జట్టు ప్రాతినిధ్యం వహించిన అశోక్, చరణ్, అరుణ్, బాలరాజ్, రాకేష్, బాలకృష్ణ మూడో బహుమతి సాధించారని కోచ్, ఫిజికల్ డైరెక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ విజయం పట్ల కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీ ఆంజనేయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వృద్ధుడు అదృశ్యం



**నేటి సాక్షి, నారాయణపేట:** మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన జిన్నారం కృష్ణ (దాదాపు 60 ఏండ్లు) 15 రోజుల నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

## ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సాయం



**నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యాదగిరి కృష్ణ, కుమార్తె పెళ్లి ఈ నెల 21న జరగనుండగా, యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ నేత రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ.. గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ.5వేలు, గ్రామ ఆడపడుచుకు రూ.10వేలు ఇస్తున్నట్టు తెలిపారు.

## మట్టి తరలింపు కలెక్టర్‌కు ఫిర్యాదు

**నేటి సాక్షి, మెట్ పల్లి:** మెట్ పల్లి - కమ్మర్ పల్లి జాతీయ రహదారిపై ఉన్న మేడిపల్లి గ్రామా శివారులో రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు లూటీ చేస్తున్న విషయాన్నీ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పిర్యాద్ చేశారు. తక్షణమే మైనింగ్ ఆపి ప్రజల సంపదను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే అక్రమార్కులు అని ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం బీఆర్ఎస్ గెలుస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పం అని ఎమ్మెల్యే సంజయ్ గుర్తుచేశారు.



## నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దు

**నేటి సాక్షి, వేమనపల్లి:** ఫెర్టిలైజర్ షాపుల యాజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ పేర్కొన్నారు. ముల్కలపేట గ్రామంలో ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా మెయింటెన్ చేయాలని,రైతులు కొన్న విత్తనాలు,ఎరువులకు రశీదులు అందించాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలు, విక్రయించవద్దని సూచించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి ఎట్టి పరిస్థితులను నకిలీ పత్తి విత్తనాలు, ఎరువులు, మందులు వాడ రాదని సూచించారు. అలాగే గ్లైసిల్ గడ్డి మందు కూడా వాడకూడదని దాని ద్వారా భవిష్యత్తులో జరిగే పర్యావరణ సమస్యల గురించి రైతులకు తెలియజేశారు. రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌లు కలిగి ఉండాలని, తాగి వాహనాలు నడప కూడదని వివరించారు.

## ఓపెన్ క్యాస్ట్ క్వారీని ప్రారంభించండి

సింగరేణి సీఎండీని కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఉద్యమ కెరటం, అసిఫాబాద్ టౌన్ :** హైదరాబాద్ లోని సింగరేణి సిఎండి కార్యాలయంలో సింగరేణి సిఎండి బలరాం నాయక్ ని సోమవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎండి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోలేటి 1ఏ టెండర్ అయి ఉన్న ఓపెన్ క్యాస్ట్ క్వారీని త్వరగా ప్రారంభించాలని సిఎండి ని కోరినట్లు ఆమె తెలిపారు.

# లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు

కన్నుల పండుగగా కల్యాణమహోత్సవం

పాల్గొన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లింగమయ్య స్వామి జాతరలో భాగంగా సోమవారం కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, కామారెడ్డి, ఆర్మూర్‌ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సతీమణి కావ్య, రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## లింగమయ్య గుట్టలో సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

**నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాదర్గుల్ లింగమయ్య గుట్టను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడారు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఆలయ పునఃప్రతిష్ఠ

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరు

నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన బొడ్రాయి రేణుకా ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యజమానులకు బ్యాంకులు సహకరించాలి



### కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. బ్యాంకు అధికారులతో పర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలు గత రెండేండ్లుగా పల్ప్(జ్యూస్) అమ్ముడుపోనందున చాలావరకు సంస్థలలో నిల్వలు ఉన్నాయని, పేరుకు పోయిన నిల్వలు అధికంగా ఉన్నందున బ్యాంకు వారికి కట్టవలసిన వడ్డీని ఆరు నెలలు పొడిగించాలని సూచించారు. దీనికి బ్యాంకర్లు ఆమోదం తెలుపగా, నివేదికను ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్‌తెలిపారు. గత సమావేశంలో కోరిన విషయాలను ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి వివరించగా, వారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక డీసీసీ జరిపి ఈ అంశాలను ఆమోదింపచేసి ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించినట్టు చెప్పారు. అందులో భాగంగా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖాధికాదికారి దశరథ రామి రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ గుంటూరు రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిబిడ్డలకు పోడు హక్కులు కల్పించాం

### ఇందిరా సౌరగిరి - జలవికాసంతో ఎస్టీలకు ఆదాయం
### వందశాతం సబ్సిడీతో సాగు యోగ్యానికి ప్రోత్సాహం
### కాంగ్రెస్‌మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్ఆర్



**నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):** తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములు అంటే కొండలు, గుట్టలే అనుకుంటాం... కానీ సాగు భూములుగా మార్చి సౌర కాంతులు వెదజల్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. 2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు 6 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూ. 12.600 కోట్లతో సౌర విద్యుత్తు, సాగునీరు 5ఏళ్లలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సౌర యూనిట్స్, బోర్ వెల్ యూజర్స్ గ్రూపుతో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యానవన పంటలు, భూగర్భ సర్వే, బోరుబావుల తవ్వకం, విత్తనాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా భూ అభివృద్ధి పనులతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని గిరిజన సంక్షేమ శాఖ చూస్తోందని లక్ష్మారెడ్డి అన్నారు. ఈనెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీలను గుర్తించి జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోర్లు, సోలార్ పంపు సెట్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసిందని కిచ్చెన్న తెలిపారు. ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర సౌర గిరి జల వికాస పథకం ప్రారంభించడం మరోసారి ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందన్నారు కేఎల్ఆర్.



# వైసీపీ నాయకుల ఔదార్యం

### పిడుగు పాటుకు గురైన కుటుంబాన్ని పరామర్శన
### 10 వేలు డబ్బులు, బియ్యం, వంట సామగ్రిలు అందజేత

**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** వెదురు కుప్పం మండలం కాపు మొండి వెంకన్న పల్లి పంచాయతీ బండమీద ఇండ్లు గ్రామంలో ఎన్ శ్యామల%-%గంగాధరం ఇంటిపై శనివారం రాత్రి పిడుగు పడుగ సామగ్రి పూర్తిగా ధ్వంసమైంది. ధాన్యం, బియ్యం, వేరుశనగ కాయలు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా 10వేల ఆర్థిక సాయం, బియ్యం, వంట సామగ్రిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్పందించి పిడుగుపాటుకు గురైన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చలం పాలెం సుకుమార్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రమణ్యం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బండి హేమ సుందర్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరకాల కుప్పం రామయ్య, మండల యూత్ లీడర్ బోడి రెడ్డి నరేష్ రెడ్డి, మండల రైతు విభాగం నాయకులు పాత గుంట బొజ్జా రెడ్డి, సంతబయలు సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయమ్మ, స్థానిక నాయకులు సుబ్బయ్య, మనీ, కుప్పెలయ్య, కృష్ణయ్య, చిన్నబ్బా పెద్దబ్బా తదితరులు పాల్గొన్నారు.





# డ్రైనేజీలు అధ్వానం

### ఇన్నాళ్లు మున్సిపల్ నిధులు ఏమైనట్లు?
### ప్రతి రూపాయి ప్రజలకోసం ఖర్చు చేస్తాం....
### ప్రధాన డ్రైనేజ్ కాలువను శుభ్రం చేయించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

నేటిసాక్షి, మిర్యాలగూడ: పట్టణంలో ప్రధాన డ్రైజేజి కాలువలు అధ్వానంగా ఉండటంతో చెట్లు, చెదారంతో పేరుకు పోయిన ప్రధాన డ్రైనేజ్ కాలువను జెసిబిలతో దగ్గర ఉండి శుభ్రం చేయించారు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో డ్రైనేజ్ నీరు ప్రవహించే ప్రధాన కాలువ కొన్ని సంవత్సరాలుగా చెట్లు చెత్త చెదారంతో పేరుకొని పోవడంతో పట్టణంలో కాలువలు డ్రైనేజ్ వ్యవస్థ మొత్తం పూడిపోయాయని, గతంలో ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల రూపాల నిధులు డ్రైనేజ్ క్లీనింగ్ కోసమని ఖర్చు చేస్తున్నట్టు బడ్జెట్ లో ఉన్నా కూడా ఎక్కడి చెత్త అక్కడే ఉందని, మరి లక్షల రూపాల నిధులు ఎటుపోయాయి అనేది అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ ధనాన్ని వృథా కాకుండా, మున్సిపల్ జెసిబి లు, మున్సిపల్ కార్మికులతో కాలువలను శుభ్రం చెపిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా

### బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్

**నేటి సాక్షి, బెజ్జంకి:** ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నదని బీఆర్ఎస్‌బెజ్జంకి మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌ఆరోపించారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇసుక అనుమతుల పేరిట ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని, డంపింగ్ చేస్తూ అక్రమంగా అధికార పార్టీ నాయకుల అండదండలతో పోలీసు వారి సహకారంతో అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుందని, డంపింగ్ చేసిన ఇసుకను సైతం అక్రమార్కులకు కట్టబెడుతున్నారని, బహిరంగ వేలం వేయడం లేదని ఆరోపించారు. బెజ్జంకిలో గ్రామపంచాయతీలో ఇళ్లకు అనుమతి లేకున్నా ఇసుకకు అనుమతులు ఇవ్వడం వెనక అధికారులు అమ్యామ్యాలు ముడుతున్నాయని తేట తెల్లమవుతుందని చెప్పారు. ఇకనైనా ఇటువంటి వాటిని పరిశీలించి వాటికి పర్మిషన్ రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, ముక్కిస తిరుపతి రెడ్డి, గుబిరే మల్లేశం, ఎలుక దేవయ్య, ఎల శేఖర్ బాబు, బిగుల్ల మోహన్, కల్లూరి రమేష్, కనగండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ హాజరు



**నేటి సాక్షి, మేడిపల్లి(దుమాల అనిల్):** మండల కేంద్రంలో సోమవారం జరిగిన వివాహ వేడుకకు మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కథలాపూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్‌మేడిపల్లి మండల మాజీ అధ్యక్షుడు అంకం సాగర్, కొండపూర్ మాజీ సర్పంచ్ ద్యావన పెల్లి అభిలాష్, మాజీ ఎంపీటీసీ జిల్లా లక్ష్మి- రాజ్, నాయకులు తదితరులు ఉన్నారు.

# మహిళలను వేధిస్తే చర్యలు




**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట మండలం కొల్లంపల్లి దర్గా వద్ద ప్రజలకు షీటీమ్ పోలీసులు అవగాహన కల్పించారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు హెచ్చరించారు. మహిళలకు షీటీమ్ పోలీసులు అండగా ఉంటారన్నారు. మహిళలు, విద్యార్థులు, బాలికలను ఎవరైనా వేధించినా, శారీరకంగా మానసికంగా బాధపెట్టినా ధైర్యంగా షీటీమ్ పోలీసులకు 8712670398 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీటీం పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి పుస్తె, మట్టెలు



**నేటి సాక్షి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల లలిత ఆచారి మనవరాలి పెళ్లికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానం కుమార్ గౌడ్ పుస్తె, మట్టెలే అందజేశారు. గ్రామంలో ఆడపడుచులకు ఎలాంటి కష్టం వచ్చినా తనను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, భారతమ్మ, ఉదయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేటలో బడిబాట



**నేటి సాక్షి, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ దేవన్నపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్ హాజరై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం పాఠశాలలో 10 వ తరగతి ఉత్తీర్ణత లో మండల టాపర్ గా నిలచిన విద్యార్థినీ వి. శ్రావ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్‌సీపీ నేతకు పరామర్శ

**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** రామచంద్రాపురం మండలంలోని సి. రామాపురం పంచాయతీలో వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకుడు మునికృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తన కుడికాలి మోకాలుకు ఆపరేషన్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వితీయ కుమారుడు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మునికృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన యోగ క్షేమాలు తెలుసుకుని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వెళ్లి పరామర్శించిన వారిలో చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి,కె.పవన్ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, కొట్టే హేమంత్ కుమార్ రెడ్డి,పలువురు పార్టీ నేతలు, స్థానికులు వున్నారు.

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌సోమవారం పరామర్శించారు. గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామ వాస్తవ్యులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు చిన్నమ్మ ఇటీవలే మరణించగా వారిని కుటుంబ సభ్యులను, అగ్గిమల్ల గ్రామానికి చెందిన అంజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన మహేష్ కు రోడ్డు ప్రమాదం జరిగి కాలు తీసేయ్యగా వారిని పరామర్శించి, కృతిమ కాలు కు నావంతు సహకారం అందిస్తానని మనోధైర్యం ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ సోమవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రోడ్డుప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అక్రమ ఇసుక, మట్టి రవాణాలను కట్టడి చేయాలని, మండలంలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాల నివారణకు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, సిబ్బంది తమ విధుల్లో శ్రద్ధ మరియు నిబద్ధతతో వ్యవహరించాలని, అలసత్వానికి తావులేకుండా ప్రజల రక్షణే ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.

## బెజ్జంకిలో ట్రాఫిక్ చెకింగ్



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి ఎక్స్‌రోడ్, పట్టణ ప్రాంతాల్లో ఏఎస్ఐ శంకర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం వెహికల్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్‌రైడింగ్ చేస్తున్న వాహనదారులు, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారిని అడ్డగించి, వారికి కౌన్సిలింగ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది ప్రమాదకరమని తెలియజేశారు. అలాగే ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రానికి చెందిన 47 మంది వ్యక్తులను దాచారం ఎక్స్‌రోడ్ వద్ద తనిఖీ చేశారు. వారి ఆధార్ కార్డులు, ఇతర వివరాలను పరిశీలించిన అనంతరం, వారు డ్యూటీ ముగిసిన తర్వాత షెల్టర్ ప్లేస్‌లోనే ఉండాలని, రాత్రి సమయంలో బయట తిరగరాదని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు.



## ప్రజావాణికి 86 వినతులు

**అర్జీలు స్వీకరించిన హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

**నేటి సాక్షి, వరంగల్ :** ప్రజావాణిలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ ల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్య నారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కరువు

- **మీరు చేయని అభివృద్ధి పనులకు శిలాఫలకాలు మార్చితే ఎలా?**
- **బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోస్కుల జలంధర్**

**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి(గుండ ప్రశాంత్ గౌడ్):** ధర్మపురిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురించి అనుచితంగా మాట్లాడడాన్ని బీఆర్ఎస్‌నాయకులు ఖండించారు. సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మండల అధ్యక్షుడు గోస్కుల జలందర్ మాట్లాడారు. నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ గెలుపు కొత్త కాదని, ధర్మపురి నియోజకవర్గ ప్రజల దీవెనలతో ఆరుసార్లు ఎమ్మెల్యే గెలిచారని, మా కంటే మీకే ఎక్కువ తెలుసు అని మీరు ప్రజలను తప్పుదోవ పట్టించి గెలిచారాని, ఏడ్చారని, తుడిసిరని, సానుభూతి తో గెలిచారని లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం నిర్వహణపై అవగాహన లేక అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ఇప్పటివరకు కొప్పుల ఈశ్వర్ మీ గురించి గానీ మీరు చేస్తున్న వ్యవహారాల గురించి మాట్లాడలేదు ఎమ్మెల్యే గా ప్రజలు గెలిపించారు ఐదు సంవత్సరాలు ఏం చేస్తారో చేయండి ధర్మపురి నియోజకవర్గం ప్రజలు ఓట్లతో గెలిచిన మీరు ఒక్క అభివృద్ధి పనైనా చేశారా ఇగో తెచిన,ఇగో జీ.ఓ మంత్రిని కలిసిన మాట్లాడిన వినతి పత్రం ఇచ్చిన ఇవన్నీ వట్టి మాటలే కానీ లక్ష్మణ్ కుమార్ అభివృద్ధి మాటల్లో తప్ప చేతుల్లో కనిపించడం లేదన్నారు. నియోజకవర్గంలో ఒక తట్టెడు మట్టి కూడా పోయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఎక్కడ ఆగిపోయాయో అక్కడి నుండి పనులు ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొప్పుల ఈశ్వర్ నిధులు మంజూరు చేస్తే చేతకాక తమపై నిందలా..? గొల్లపల్లి మండలం కేంద్రంలో కొప్పుల ఈశ్వర్ గురుకుల పాఠశాల శాశ్వత భవనం నిర్మాణానికి 17కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేస్తే, మీరు శిలాఫలకాన్ని మార్చి, మీ పేరు పెట్టి మీరే మంజూరు చేసినట్లుగా చెప్పుకుంటున్నది మీరు కదా అని ప్రశ్నించారు. విచిత్రం ఏమిటంటే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం ఈ ఎండాకాలం లో ఒక్కరు కూడా నీళ్ళ కష్టాలు లేవని మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కొప్పుల ఈశ్వర్ గురించి లక్ష్మణ్ కుమార్ విమర్శలు చేయడం మానుకొని, హుందాగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పీఏసీఎస్‌చంధోలి చైర్మన్ గందె వెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎరవేణి రమేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కోమల్ల జలందర్, పార్టీలో వివిధ హొదా కల్గిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు భోజనపు శ్రీనివాస్, గోలి గంగారెడ్డి, ఎడమల మల్లారెడ్డి, పెంచాల తిరుపతి, మారం రాజశేఖర్, కలికోట సత్యం, గడ్డం మోహన్ రెడ్డి, బొడ్డు గోపాల్ రావ్, జోగులా మహేష్, ఎరవేణి కన్ను, జనుప లచ్చయ్య, కాల్వ మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి

**కమిషనర్ ఎన్.మౌర్య.. ● పీజీఆర్ఎస్ కు 42 వినతులు**



**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కి ఫోన్ ద్వారా 10 మంది సమస్యలు తెలుపగా, 32 మంది నేరుగా వచ్చి కమిషనర్ కు వినతులు అందజేశారు. శ్రీనివాసపురం వద్ద డ్రైనేజీ కాలువ పనులు చేయాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఎక్కడా మురుగునీరు ఆగకుండా, చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, ఏసిపిలు బాలాజి, మూర్తి సర్వేయర్ కోటేశ్వర రావు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. రూ. 31,58,500 విలువ గల 102 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి శ్రీనాథ్ రెడ్డికి సన్మానం

**నేటి సాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ని గునుకుల కొండాపూర్ లో శ్రీ నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన భజన మండలి వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్, గన్నేరువరం మండల యువజన ఉపాధ్యక్షులు లింగంపల్లి హరీష్, యువజన నాయకులు న్యాలపట్ల రమేష్ గౌడ్, నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన అధ్యక్షులు జాగిరి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నేలపట్ల శంకర్ గౌడ్, ముఖ్య సలహాదారులు కొరివి కొమురయ్య,లింగంపల్లి అనిల్, ఆహ్వాన కమిటీ చైర్మన్ లింగంపల్లి తిరుపతి, మరియు భక్త బృందం హనుమండ్ల భాస్కర్, కొరివి చెన్నయ్య లింగంపల్లి కనకయ్య, లింగంపల్లి శంకర్, కొరివి విజయ్, కొరివి గంగరాజు, తాళ్లపల్లి రమేష్, హనుమండ్ల ధర్మరాజు, గొల్లపెల్లి బాలయ్య, కొరివి రాములు, కొరివి రవి, సంఘం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెన కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో గత ఐదు రోజుల నిర్వహిస్తున్న బీబీకే క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు రాత్రి బహుమతులు ప్రదానం చేశారు. 8 జట్లు పాల్గొనగా భీమ్ రాజ్ పల్లి జట్టు విన్నర్ గా నిలిచింది. చివరి నిమిషంలో ఒక్క బంతిలో ఆరు పరుగులు తీసి జట్టును గెలిపించిన ఎనగందుల రూపేష్‌ను ఎస్సై సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దట్నూరు జట్టు రన్నర్ గా నిలిచింది. ఇరుజట్ల కెప్టెన్లు కంది మహేష్, నిశాంత్, మిగతా టీం ప్లేయర్లకు ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా టోపీలను అందజేశారు. బొమ్మన కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి బీబీకే ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి శిక్షణ సామాన్వయ కర్త తాడూరి శ్రీనివాస ఆచార్య, జిల్లా కన్వీనర్ డాక్టర్ వంశీ కృష్ణ, మండల కన్వీనర్ తిరుపతి రావ్, కాంగ్రెస్ నాయకులు కిష్టం పేట రమేష్ రెడ్డి, ములకాల శ్రీనివాస్, మద్దూరి నవీన్, నర్సింహా రెడ్డి, రాజలింగ్, సింగారపు దొంగన్న, లచ్చయ్య, కంది సత్తయ్య, రఘపతి తదితరులు పాల్గొన్నారు.

# లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలు గల్లంతు



## ఎట్టకేలకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు విజయం



ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే గెలవాల్సిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరాజయం పాలైంది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు ఓ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారీ స్కోరును కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలపై నీళ్లు చల్లింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు తలపడ్డాయి.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో లఖ్‌నవూ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. సన్‌రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న లఖ్‌నవూ ఓపెనర్లు మిచెల్ మార్ష్ (65), మార్‌క్రమ్ (61) బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించారు. మార్ష్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత వచ్చిన నికోలస్ పూరన్ (45) మరోసారి కీలక పరుగులు చేశాడు. దీంతో లఖ్‌నవూ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఎషాన్ మలింగ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. హర్ష్ దూబే, హర్షల్ పటేల్, నితీష్ ఒక్కో వికెట్ తీశారు. లఖ్‌నవూ నిర్దేశించిన 206 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (59) హాఫ్ సెంచరీ చేసి ఛేజింగ్‌లో కీలక పాత్ర పోషించాడు. అలాగే ఇషాన్ కిషన్ (35), హెన్రిచ్ క్లాసెన్ (47), కమిందు మెండిస్ (32) కీలక రన్స్ చేశారు. దీంతో సన్‌రైజర్స్ టీమ్ 18.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో దిగ్వేష్ రాఠీ రెండు వికెట్లు తీశాడు. రోర్క్, శార్దూల్ ఠాకూర్ ఒక్కో వికెట్ పడగట్టారు. ఈ పరాజయంతో ఈ టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి లఖ్‌నవూ నిష్క్రమించింది.

## శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనత




పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్ ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది.పంజాబ్ కింగ్స్?కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరపున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు. ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్?ను విడిచిపెట్టాడు. గత సీజన్‌లో కోల్‌కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్‌కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరపున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్?గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు. లఖనవూ సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ (34) తర్వాత ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా శ్రేయస్ (27) నిలిచాడు.ఈ సీజన్‌లో పంజాబ్ తొలి ఐపీఎల్? టైటిల్‌ను లక్ష్యంగా పరుగులు పెడుతోంది. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో 17 పాయింట్లు సాధించింది. ఇంకా 2 మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం గమనార్హం. ఫైనల్‌కు చేరుకునే అవకాశాన్ని మెరుగుపరచడానికి పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలవాలని పంజాబ్ లక్ష్యంగా చేసుకుంది. శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు తమ తొలి టైటిల్‌ను అందించగలరా లేదా అని క్రికెట్ అభిమానులు వేచి చూస్తున్నారు.

## ఆసియా కప్ నుంచి భారత్ ఔట్?

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా- బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది ఆ వార్తలను ఖండించింది.కాగా, అంతకుముందు ఈ ఏడాది జరిగే ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు చెప్పాయి. ఇక, జూన్‌లో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా క్లారిటీ ఇచ్చారు."ఈరోజు ఉదయం నుంచి, ఆసియా కప్ మరియు ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని BCCI నిర్ణయించినట్లు కొన్ని వార్తల నివేదికలు మా దృష్టికి వచ్చాయి. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. BCCI తదుపరి ACC ఈవెంట్‌ల గురించి చర్చించలేదు లేదా అలాంటి చర్యలు తీసుకోలేదు. ACCకి ఏం లేఖ రాయడం గురించి కూడా చెప్పలేదు. ఈ దశలో, మా ప్రధాన దృష్టి ఐపీఎల్?, పురుషులు- మహిళల తదుపరి ఇంగ్లాండ్ సిరీస్‌లపై ఉంది." అని క్లారిటీ ఇచ్చారు. అంతకుముందు, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడిలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్‌ను ఏకాకిని చేయాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ ఈవెంట్లకు ఉన్న స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్‌కు చెందిన వారే. కాగా, భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ లేకుండా ఆసియా కప్ ఉంటే, దాన్ని ప్రసారం చేసేందుకు బ్రాడ్‌కాస్టర్లు కూడా అంత ఆసక్తి చూపించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో టీమ్?ఇండియా లేకుండా ఆసియా కప్ టోర్నీని నిర్వహించడం అనేది సరైన నిర్ణయం కాదని ఏసీసీ భావించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాల అభిప్రాయపడ్డట్లు వార్తలు వచ్చాయి. 2023 ఆసియా కప్ ఎడిషన్‌పైనా భారత్-పాకిస్థాన్ సంబంధాలు ప్రభావం చూపిచాయి. ఆ ఎడిషన్‌లో టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చింది. ఆ దేశానికి వెళ్లేందుకు బీసీసీఐ ఒప్పుకోలేదు. దీంతో శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను ఏర్పాటు చేశారు. మామూలుగానే ఇండియా-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగట్లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఆడుతున్నాయి. ఇప్పుడు




ఆసియా కప్ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించిన నేపథ్యంలో టోర్నీని వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



## నా దృష్టిలో విరాట్ కోహ్లీనే బెస్ట్ కెప్టెన్

### మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీనే అత్యుత్తమ రెడ్ బాల్ కెప్టెన్ అని కొనియాడాడు. ఇటీవల విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. కోహ్లీ రిటైర్మెంట్ తనను ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన రవి శాస్త్రి.. ఫిట్‌గా ఉన్నా మానసిక అలసటతోనే రిటైర్మెంట్ ప్రకటించాడని తెలిపాడు. రిటైర్మెంట్ ప్రకటించే వారం రోజుల ముందు తనతో మాట్లాడాడని కూడా రవిశాస్త్రి గుర్తు చేసుకున్నాడు.తాజాగా ఓ టీవీ చర్చలో విరాట్ కోహ్లీనే అత్యుత్తమ టెస్ట్ కెప్టెన్ అని చెప్పుకొచ్చాడు.'విరాట్ కోహ్లీ అత్యుత్తమ రెడ్-బాల్ కెప్టెన్. కోహ్లీ కెప్టెన్సీలో భారత్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. విదేశాల్లోనూ విజయాలు సాధించింది. కోహ్లీ ఆట పట్ల అంకితభావం, దూకుడు, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడం వంటి లక్షణాలను నన్ను ఆకట్టుకున్నాయి. కోహ్లీ జట్టులోని ఆటగాళ్లను వెన్నుదట్టి ప్రోత్సహించేవాడు. కష్ట సమయాల్లో ఆటగాళ్లకు అండగా నిలిచేవాడు. మహ్మద్ షమీ విషయంలో కోహ్లీ చూపిన మద్దతును మరిచిపోలేను. జట్టులో ఫిట్‌నెస్ సంస్కృతిని తీసుకొచ్చిందే కోహ్లీ.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ కారణంగానే టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెరిగిందని కూడా రవిశాస్త్రి చెప్పాడు. కోహ్లీ దూకుడు.. నిలకడైన ఆటతోనే ప్రేక్షకులు మళ్లీ సంప్రదాయ క్రికెట్‌ను చూడటం మొదలు పెట్టారని, కోహ్లీ సారథ్యంలోని భారత జట్టును చూసేందుకు జనాలు ఎదురు చూసేవారని తెలిపాడు. టెస్ట్ క్రికెట్‌కు కోహ్లీ కంటే గొప్ప ప్రచారకర్త లేడని అభిప్రాయపడ్డాడు.విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. అతని సారథ్యంలోనే టీమిండియా ఆసీస్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. ఒకసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరింది.



## గంభీర్ వల్లే శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం

### మాజీ క్రికెటర్ గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కారణంగానే స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందంటూ భారత దిగ్గజ మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ కీలక పాత్ర పోషించినప్పటికీ అతనికి దక్కాల్సిన గుర్తింపు దక్కలేదుని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కానీ, కేకేఆర్ ఛాంపియన్‌గా నిలిచినందుకు గంభీర్‌కే క్రెడిట్ అంతా ఇచ్చారని, అయ్యర్‌ను పట్టించుకోలేదని అన్నారు.గత ఏడాది కేకేఆర్‌కు మూడవ ఐపీఎల్ ట్రోఫీని అందించడంలో అయ్యర్ కీలక పాత్ర పోషించాడు, డొమెస్టిక్ క్రికెటర్‌లో ముంబై తరపున మంచి ప్రదర్శన కనబర్చాడు, ఇప్పుడు ఐపీఎల్ 2025లో 2014 తర్వాత మొదటిసారి పంజాబ్ కింగ్స్‌ను ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. అయితే గత సీజన్‌లో ఐపీఎల్ విజయానికి అతనికి క్రెడిట్ దక్కలేదు. అన్ని ప్రశంసలు వేరొకరికి దక్కాయి. జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించేది కెప్టెన్, డగౌట్‌లో కూర్చున్న వ్యక్తి కాదు అని గవాస్కర్ బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్‌తో అన్నారు. "చూడండి, ఈ సంవత్సరం అతనికి మంచి క్రెడిట్ లభిస్తోంది. ఎవరూ రికీ పాంటింగ్‌కు పూర్తి క్రెడిట్ ఇవ్వడం లేదు " అని గవాస్కర్ అన్నారు. కాగా, శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ 2024లో కేకేఆర్ కెప్టెన్‌గా ట్రోఫీ గెలిచినప్పటికీ.. ఆ జట్టు నుంచి బయటికి వచ్చేశాడు. ఐపీఎల్ 2025 కోసం జరిగిన మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అయ్యర్‌ను రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఆ భారీ ధరకు ఇప్పటివరకు అయితే అయ్యర్ హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేస్తున్నాడు. 11 మ్యాచ్‌ల్లో 50.63 సగటుతో 405 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. పైగా దాదాపు 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు వెళ్లింది. అది కూడా అయ్యర్ కెప్టెన్‌గా వచ్చిన తొలి సీజన్‌లోనే జరిగింది.

# కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు



సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మీడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ -ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు- సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్ప టికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట. కాగా ఈ సినిమా కథ యాక్షన్, ఎమోషన్ తో యువతను ఆకర్షించేలా ఉంటుందని అంటున్నారు. అంతే కాదు మహేష్ బాబు ఈ ప్రాజెక్ట్‌ను దగ్గరుండి చూస్తూ, కొన్ని నిర్మాణ అంశాల్లో కీలక సలహాలు ఇస్తున్నాడని సమాచారం.

# త్వరలోనే నంది అవార్డుల పునరుద్ధరణ



## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం


### మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రోజుల్లో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలు సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో రచిస్తున్నామని ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బైరైవం ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ.. ఏపీలో అద్భుతమైన అందాలున్నాయి. ఇక్కడ సినిమా షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇంకా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చెందాల్సి ఉంది. దానికి సంబంధించి స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీరికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి పాలసీ తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మాదిరిగానే విశాఖపట్నం అభివృద్ధి చేస్తాం అని అన్నారు. చాలాకాలంగా మూలన పడిపోయిన నంది అవార్డులను పునరుద్ధరిస్తాం. అతి తర్వలో ఆ అవార్డులకు సంబంధించి ప్రకటన ఇస్తాం. పరిశ్రమకు చెందిన ముఖ్యమైన నిర్మాతలు, దర్శకులు, నటులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నూటికి నూరు శాతం సినిమా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం అని అన్నారు. ఇదిలావుంటే భైరవం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు వస్తున్నానని నటి అదితి శంకర్ అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మించారు. ఈ సినిమాలో మరో ఇద్దరు కథానాయికలుగా ఆనంది, దివ్య పిళ్ళై నటించారు. మే 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో అదితి శంకర్ మాట్లాడారు.



# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది


## నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం



జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర-2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే ట్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటు-న్నాడు.

# రాజ్-సమంత వ్యవహారం

## ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్-రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉదేశించే పెడుతున్నట్లు-గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.